అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 05 అక్టోబర్ 2025 పేజీలు : 04

కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా సూపర్ సిక్స్ హామీల అమలు

ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15000 ఆర్థిక సహాయం పథకం ప్రారంభం

ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

జెండాఊపి ర్యాలీని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

సమావేశానికి హాజరైయిన ఆటో డైవర్లు

బుక్కరాయసముద్రం అక్టోబర్ 4 ప్రభాతవార్త

కూటమిప్రభుత్వం సంక్షేమదిశగా అడుగులు వేస్తాఉంది, దసరా కానుకగా ఆటోరిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ,15000 ఆర్థిక సహాయం అందజేస్తాఉన్నామని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మ కట్ట వద్ద నుండి గ్రామ సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ తోపాటు జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎడిసిసి చైర్మన్ కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిది ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యనిరకవహక కార్యదర్శి రామలింగారెడ్డి, పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆటోడ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటీశాఖమంత్రి నారాలోకేష్, పాల్గొన్న ఆటో డ్రైవర్ల సేవా కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ మాట్లడుతూ కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున పథకాలు అమలు చేస్తోంది. శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా 1643 మందికి మెత్తం రూ, 2,47,25000 లు లబ్దిదారులకు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హీమీలను నెరవేర్చడమే కాకుండా ఇప్పుడు ఈ కొత్తపథకాన్ని కూడ పటిష్టంగా అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాధాలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం 10,000 మాననరతమే ఇచ్చింది. కూటమి ప్రభుత్వం అధనంగా 50శాతం పెంచి 15000 అందిస్తోంది. వైసీపీ ప్రభుత్వం విధించిన రూ, 20,000 గ్రీన్ టాక్స్‌ను తగ్గించి రూ, 3000 మాత్రమే వసూలు చేస్తూ డ్రైవర్లకు పెద్దఎత్తున ఉపశమనం కల్పించింది. ఫిర్యాదుల కోసం మన మిత్ర వాట్సాప్ ప్రత్యేక వ్యవస్థ 9552300009 అర్హత ఉండి కూడ జాబితాలో పేరే లేకుంటే వాట్సాప్ ద్వారా ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. లబ్దిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యేడ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూసించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మార్కెట్‌యాడ్ కమిటీ చైర్మన్ దండు శ్రీనివాసులు, పసుపుల శ్రీరామిరెడ్డి, డిటిసి వీర్రాజు, ఆర్డీఓ కేశవనాయుడు, టిడిపి మండల అధికార ప్రతినిది ఓబులపతి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎంపిడిఓ సాల్మన్, డిస్టిక్ మిషన్ వాత్సల్య మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా, బిఎన్ శ్రీదేవి, తోపాటు నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని ఆటో నడపండి

- ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- స్వయంగా ఆటో ఎక్కిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- తప్పుడు మాటలు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రకాష్ రెడ్డికి హెచ్చరిక

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఆటో కార్మికులు

అనంతపురం రూరల్, అక్టోబర్ 04 ప్రభాతవార్త

ఆటో డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఒక సంవత్సరానికి 15వేల ఆర్థిక సాయం అందిస్తోందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా కళ్యాణదుర్గం రోడ్డులోని జొన్నా ఐరన్ మార్ట్ వద్ద నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా ఆటోలో ఎక్కి కొద్ది దూరం ఆటో నడిపి డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రయాణం చేశారు. వందలాది ఆటోలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని జేఎస్పీ ఫంక్షన్ హాల్ వరకు ఈ ప్రదర్శన సాగింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతపురం జిల్లా మరియు రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. మొత్తం 1752 మందికి 2కోట్ల 63 లక్షల రూపాయల మెగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఇష్టానుసారంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని కష్టాల్లోకి నెట్టారన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీల మేరకు పథకాలన్నీ అమలు చేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు కేవలం 10వేల రూపాయలు మాత్రమే ఇచ్చారని.. అది కూడా తమ పార్టీకి చెందిన వారికి మాత్రమే పథకాన్ని వర్తించేలా చూశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం ప్రస్తుతం రాష్ట్రంలో 2లక్షల 90 వేల మందికి ఈ పథకాన్ని అందిస్తున్నారని 463 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. అదే సమయంలో ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే సునీత కొన్ని సూచనలు చేశారు. ఆటో డ్రైవర్లు చాలా కష్టపడతారని.. అయితే వారికి లైసెన్స్ లేకపోవడం వల్ల చాలా నష్టాలు జరుగుతాయన్నారు. ఇప్పుడు ఈ పథకం కూడా లైసెన్స్ లేకుంటే వర్తించదన్నారు. అంతే కాకుండా పోలీసులు ఎప్పుడైనా పట్టుకున్నప్పుడు జరిమాణాలు కూడా విధిస్తారన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకొని నిబంధనలను పాటిస్తూ ఆటో నడపాలన్నారు. మీరు ఆటోలు నడిపే సమయంలో కొన్ని కుటుంబాలు మీ చేతుల్లో ఉంటాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. మీరు చేసే చిన్న పొరపాటు కూడా చాలా పెద్ద నష్టాన్ని ఇస్తుందన్నారు. అందుకే ఒక అమ్మగా, అక్కగా మీరు బాగుండాలన్న ఉద్దేశంతో ఈ సూచన చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిందని దీనిపై ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారన్నారు. మరోవైపు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో లబ్ధిదారులతో పదివేల రూపాయలు తీసుకుంటున్నామన్న వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. మరోసారి తప్పుడు మాటలు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. చేతనైతే నిరూపించాలన్నారు. పరిటాల కుటుంబం ఒకరికి ఇచ్చే కుటుంబం కానీ.. తీసుకునే కుటుంబం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల, స్థానిక జనసేన, బిజెపి, టిడిపి నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల వృత్తి గౌరవప్రదమైనది

వారి అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఆటో వృత్తి గౌరవప్రదమైనదని వారి అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం చేపట్టిందనిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా పట్టణంలో పెద్ద ఎత్తున ఆటోల ర్యాలీ నిర్వహించారు. ఆటోలో కలెక్టరు, ఎమ్మెల్యే, మాజీమంత్రి కొంత దూరం ప్రయాణించారు. ఈ ర్యాలీ సాయి ఆరామం అతిథి గృహం వరకు కొనసాగింది. అక్కడ జరిగిన సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త ప్రాంతాలకు వచ్చిన వారికి అక్కడి అన్ని విశేషాలు ఆటో డ్రైవర్ల ద్వారానే తెలుస్తాయన్నారు. అదే ఆటో డ్రైవర్ల గొప్పతనం అని ప్రయాణికులను నిబంధనల మేరకు గమ్య స్థానాలకు క్షేమంగా చేర్చాలన్నారు. వారి అభివృద్ధికి ప్రభుత్వం ఒక్కో ఆటోకు 15000 ప్రకారం సహాయం అందిస్తోందన్నారు. మీ పిల్లలను బాగా చదివించాలని, ఎలాంటి చెడు అలవాట్లకు పోరాదన్నారు. ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ, దేశంలో 4 శాతం ఆటో డ్రైవర్లు ఉన్నారని, అలాగే రవాణా రంగంలో 20 శాతం ఆటోలు ఉన్నాయన్నారు. తాను కూడా చిన్నప్పుడు స్కూలుకు ఆటోలోనే వెళ్లే దానిని అని తెలిపారు. ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో ఆనందంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏటా 15000 సహాయం అందిస్తున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1076 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.60 కోట్లు ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ, ఇది ఒక మంచి కార్యక్రమమని ఆటో డ్రైవర్లకు చేయూతనివ్వాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఎవరికైనా చలానా లాంటి సమస్యలు ఉంటే అలాంటి ఆటో డ్రైవర్ల అందరికీ నేను చలానాలు చెల్లించి భరిస్తానని ప్రకటించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు మెగా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి శాఖ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, టిడిపి నాయకులు శ్రీరామ్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, సామ కోటి ఆదినారాయణ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారు..

- దసరా కానుకతో ఆటో డ్రైవర్లకు కళ్లలో ఆనందం కనిపిస్తోంది : ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఆటోడ్రైవర్లకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అక్టోబర్ 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం దసరా కానుకగా ఇవాళ 2లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతపురం నగరంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. వందలాదిమంది ఆటో డ్రైవర్లు అర్బన్ టిడిపి కార్యాలయం వద్దకు ఆటోలతో సహా వచ్చారు. అనంతరం టిడిపి నాయకులు, ఆటో డ్రైవర్లతో కలిసి ఈ ప్రదర్శన సాగింది. రవాణాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఖాకీ దుస్తులు ధరించి మిగతా 2లో...

కష్టాలు పడుతున్న కార్యకర్తల కోసమే ఈ డిజిటల్ బుక్..!!

- మీ రెడ్‌బుక్‌కు దీటుగా...మా డిజిటల్ బుక్‌తో పగ సాధిస్తాం - కాఫీ విత్ కలగేరిలో...నిప్పులు చెరిగిన ఉషశ్రీచరణ్

- కూటమి ప్రభుత్వం సంక్షేమం పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు

- మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌ను గజమాలతో సన్మానించిన అంజన్‌రెడ్డి

పోస్టర్లను విడుదల చేస్తున్న జిల్లా అధ్యక్షురాలు

గోరంట్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ పాలనలో మీరు సాగిస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని తలదన్నేలా ప్రస్తుతం మీరు చేస్తున్న అరాచకాలను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి మా ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా చట్టపరంగా శిక్షిస్తామని కాఫీ విత్ కలగేరి కార్యక్రమంలో మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గోరంట్ల మండలంలోని మల్లాపల్లి పంచాయతీ పరిధిలోని కలిగేరి గ్రామంలో శనివారం కాఫీ విత్ వైసిపి క్యాడర్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ ఇంటింటికి వెళ్లి పలకరిస్తూ ఆకట్టుకునే విధంగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఉషశ్రీచరణ్‌ను పెనుకొండ నియోజకవర్గ పార్టీ ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షులు అంజన్‌రెడ్డి గజమాలతో సన్మానించి స్వాగతం పలికారు. కలగేరి గ్రామంలో శనివారం ఉదయమే గ్రామంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గుడ్ మార్నింగ్ అంటూ ప్రజలతో మమేకమై కాఫీ త్రాగుతూ ప్రజలందరినీ మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ పలుకరించారు. ఈ సందర్భంగా గోరంట్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ డిజిటల్ బుక్‌ను ఉషశ్రీచరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను బాధలను ఈ డిజిటల్ బుక్‌లో పొందుపరచవచ్చని కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నాయకులు అధికారులు పెట్టే ఇబ్బందులను ఈ డిజిటల్ బుక్‌లో పొందుపరిస్తే రేపు జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత అధికారులు ట్రాన్స్‌ఫర్ లేదా రిటైర్డ్ అయిన సరే వదిలే ప్రసక్తి లేకుండా న్యాయపరంగా శిక్షించే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకోవటానికి ఈ డిజిటల్ బుక్ ఎంతగానో దోహదపడుతుందని ఉషశ్రీచరణ్ అన్నారు. ఎన్నికల సమయంలో కేవలం ఓట్ల కోసం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గతంలో కులమతాలకు పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందజేసిన ఏకైక సిఎం మా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, సీనియర్ నాయకులు పోతుల రామకృష్ణారెడ్డి, గోరంట్ల ఉపసర్పంచు రాజారెడ్డి, మాజీ ఎంపిటిసి గంగిరెడ్డి, రాణాప్రతాప్‌సింగ్, జీనం శ్రీనివాసులు, ఎంపిపి భర్త మూర్తి, ఓబుల్‌కుమార్, అశ్వత్థరెడ్డి, వానవోలు రాఘవేంద్ర, మల్లాపల్లి బాబావలి, వానవోలు సర్పంచు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

గజమాలతో సన్మానిస్తున్న కార్యకర్తలు

కులగణన కోసం ఉద్యమిద్దాం ఇది మన హక్కు

అవసరం అయితే ఢిల్లీ కి వెళ్లి కేంద్రాన్ని నిలేద్దాం.... బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పిలుపు

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లో జనగణనతో పాటు కుల గణన చేసి వెనకబడిన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కేలా చూడాలని , స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల మూలంగా నష్టపోతున్న వారిని పైకి తీసుకురావాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేస్తే చలో అమరావతి అవసరం అయితే ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని నిలేద్దాంని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు పిలుపు నిచ్చారు. అనంతపురం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షతన శనివారం జన గణన , కులగనన సాధన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా రామకృష్ణ హాజరై మాట్లాడుతూ జనగణన చేసిన సందర్భంలో కులగణన చేసి రాజకీయంగా వెనకబడిన వర్గాలను ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఇందుకోసం వెనకబడిన వర్గాలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కర్ణాటక , తెలంగాణలో జన గణనతో పాటు కుల గణన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేస్తున్న తీరును గుర్తు చేశారు. ఆరు దశాబ్దాలుగా వెనకబడిన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేదని కుమ్మరి, కమ్మరి , నాయి బ్రాహ్మణ, వడ్డెర తదితర వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేదన్నారు . ప్రస్తుతం అనంతపురం ఉమ్మడి జిల్లా లో బీసీల్లో నాలుగు కులాలకు సంబంధించిన వారు మాత్రమే వున్నారని కులగణాలతో ఈ అవకాశం అందరికీ వస్తుందని రామకృష్ణ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఇలాంటి సదస్సులు ఏర్పాటు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీలలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు . గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కుల గణన చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అవసరమైతే కేంద్రం మెడలు వంచడానికి దానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ కుల గణన వల్ల ప్రభుత్వాలకు సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సులభతరంగా ఉంటుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా ఇబ్బంది ఉండదని గుర్తు చేశారు. బీసీలకు అన్యాయం జరిగితే న్యాయస్థానం ఆశ్రయించి స్థానిక సంస్థల ఎన్నికలను కూడా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బి సి, ఎస్ సి, ఎస్ టి, బడుగు బలహీన వర్గాల కోసం జిఓ విడుదల చేసిందని జగదీష్ తెలిపారు. పక్క రాష్ట్రాలలో అట్టడుగున కోసం ప్రభుత్వాలు ముందడుగు వేస్తుంటే ఈ రాష్ట్రంలో మిగతా 2లో...

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

నిందితులను అరెస్ట్ చేసి పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

- దేవాలయాలను టార్గెట్ చేసుకుని చోరీలకు పాల్పడిన ముగ్గురు నిందితులు
- 22 లక్షల విలువ చేసే 12.350 కేజీల వెండి, 44 గ్రాముల బంగారు ఆభరణాలు, 20 కేజీల ఇత్తడి గంటలు మరియు 5 కేజీల రాగి బిందె స్వాధీనం..
- ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలలో పలు దొంగతనాలకు పాల్పడిన ఈ ముఠాను పట్టుకుని మొత్తం 20 కేసులను ఛేదించిన కళ్యాణదుర్గం రూరల్, యు.పి.ఎస్ పోలీసులు

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్, . అరెస్టు చేసిన అంతర్రాష్ట్ర నిందితుల వివరాలు తెలియజేసిన జిల్లా ఎస్పీ. దేవాలయాలలో దొంగతనాలకు పాల్పడిన సెట్టూరు మండలం మా కడి గ్రామ నివాసులు వి.మర్రిస్వామి(45) వి.రాజు (37), ముచ్చర్లపల్లి శ్రీనివాసులు (49)

నేపథ్యం: ముగ్గురు నిందితులు మంచి స్నేహితులు. పేకాట, తాగుడు, తదితర దుర్యసనాలకు బానిసలు అయి బాగా అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చడానికి మరియు వ్యసనాల కొనసాగింపు కోసం ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని భావించారు. దేవాలయాలు మరియు ఊళ్లకు దూరంగా ఉన్న ఇళ్లలో దొంగతనాలు చేసి తద్వారా డబ్బులు సులువుగా సంపాదించాలని వ్యూహరచన చేసుకున్నారు. దేవాలయాలు, ఇళ్లకు వేసిన తాళాలు పగులకొట్టి విలువైన బంగారు మరియు వెండి ఆభరణాలను, మరియు ఇత్తడి, రాగి వస్తువులను దొంగతనాలు చేశారు. కళ్యాణ్ దుర్గం డివిజన్లోని పలు మండలాల దేవాలయాల్లో చోరీలు చేసేవారు. వీరి పైన నిగా ఉంచిన కళ్యాణ దుర్గం డీఎస్పీ రవిబాబుకు పక్కా ఈ సమాచారం అందడంతో కళ్యాణదుర్గం రూరల్ మరియు రూరల్ యు.పి.ఎస్ సి.ఐ లు నీలకంఠేశ్వర, వంశీకృష్ణల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఈరోజు ఉదయం కుర్లపల్లి క్రాస్ వద్ద ఈ ముగ్గుర్ని అరెస్టు చేశారు. ఈ ముగ్గురు కూడా పాత నేరస్తులు. కర్నాటకలోని హిరియూర్, అబ్బినహాళ్, చెళ్లికెర పోలీసు స్టేషన్లలో దొంగతనం కేసులు మరియు జిల్లాలోని శెట్టూరు, కళ్యాణదుర్గం రూరల్ యు.పి.ఎస్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇది వరకే లిక్కర్ మరియు గ్యాంబ్లింగ్ కేసులు ఉన్నాయి. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో చాకచక్యంగా అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకున్న కళ్యాణదుర్గం రూరల్ మరియు రూరల్ యు.పి.ఎస్ సి.ఐ లు నీలకంఠేశ్వర, వంశీకృష్ణల బృందాలను ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

రికవరీ చేసిన విగ్రహాలను చూపిస్తున్న ఎస్పి

పశు వధశాలలపై అధికారుల దాడి

- గోశాలకు 120 పశువుల తరలింపు
- గోసంరక్షణ సంస్థ ఫిర్యాదు తోనే..

భారీగా నిల్వ చేసిన తోల్లు

విచారణ చేస్తున్న అధికారులు

హిందూపురం అక్టోబర్ 4 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని పరిగి రోడ్డు కంపోస్ట్ యార్డ్ పక్కన అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పశు వధ కేంద్రాలపై పోలీసులు, మున్సిపల్ అధికారులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి దాడులు చేశారు. గో సంరక్షణ స్వచ్ఛంద సంస్థ మహారాష్ట్ర నుంచి ఫిర్యాదు రావడంతో బెంగళూరు కేంద్రంగా ఉన్న ప్రాంతీయ కార్యాలయం నుంచి ప్రతినిధులు స్వయంగా వచ్చి హిందూపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి గోవులను అక్రమంగా బెంగళూరుకు తరలిస్తున్నారని తెలిసిందని అక్కడ విచారించగా హిందూపురం నుంచి భారీ ఎత్తున గోమాంసం ఎద్దు మాంసం బెంగళూరుకు వస్తున్నట్లు తెలిసింది అన్నారు. ఉన్నత స్థాయి నుంచి ఆదేశాల రావడంతో సత్యసాయి జిల్లా ఎస్పీ నుంచి కూడా స్థానిక పోలీస్ అధికారులకు ఆదేశాలు వచ్చినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే డి.ఎస్.పి మహేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున నేతృత్వంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, కరీం, పోలీస్, మున్సిపల్ సిబ్బంది శనివారం పెద్ద ఎత్తున పశువధ కేంద్రాలపై దాడులు చేసి అక్కడ వధ చేసేందుకు సిద్ధంగా ఉన్న 120 పశువులను గుర్తించారు. ఇందులో 5 ఆవులు, కొన్ని దూడలు ఉన్నట్లు డిఎస్పి తెలిపారు. అంతేకాకుండా 200 కేజీల మాంసాన్ని, భారీ ఎత్తున తోళ్ల నిల్వ ను కూడా గుర్తించారు. ఈ పశువులను రక్షిస్తూ కళ్యాణదుర్గం లోని గోశా లకు తరలించేందుకు ఏర్పాటు చేసినట్లు అధికారులు

908 ఆటో డ్రైవర్లకు 1.36 కోట్లు

ఆటోలతో టిడిపి భారీ ర్యాలీ

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

హిందూపురం టౌన్ అక్టోబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఆటోడ్రైవర్లకు ఆర్థికంగా సహకారం అందించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించి ఒక్కొక్కరికి 15000 మంజూరు చేసిన ప్రభుత్వంలో హిందూపురంలో ఆటలతో తెలుగుదేశం పార్టీ భారీ ర్యాలీ నిర్వహించింది. శనివారం ఉదయం ఎంజిఎం క్రీడా మైదానం నుండి ప్రదర్శన ప్రారంభమై రాజీవ్ గాంధీ సర్కిల్ మీదుగా ఆర్టీవో కార్యాలయంకు చేరుకుంది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, మున్సిపల్ చైర్మన్ రమేష్ తదితరులు ప్రసంగించారు. సూపర్ సిక్స్ హామీలన్నింటిని నెరవేరిచిన తర్వాత కూడా హామీ ఇవ్వకపోయినా ఆటో డ్రైవర్ల కు ఆర్థిక సహాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించడం చారిత్రాత్మకం అన్నారు. హిందూపురం నియోజకవర్గంలో 908 మంది ఆటో డ్రైవర్లకు రూ. 1.36 కోట్లు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ బాలాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కార్పొరేషన్ డైరెక్టర్లు ఆనంద్, శ్రీదేవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు కరువు ..

ఆటోలో ప్రయాణం సురక్షితమా?

కనేకల్లు అక్టోబర్ 04 ప్రభాతవార్త

కనేకల్ పట్టణంలో ఆర్టీసీ బస్సులు కొన్ని సంవత్సరాల క్రిందట కనేకల్ పట్టణంలో అనంతపురం, గుంటకల్, కళ్యాణదుర్గం, హిందూపురం, మడకశిర,బళ్లారి, చెలికేరా, బెంగుళూరు ప్రతిరోజు ఆర్టీసీ బస్సులు వచ్చేవి పోయేవి, 2025 సంవత్సరములోన నుంచి బస్సులు కనబడకుండా రాకుండా పోయాయి. ఇదే విషయం కళ్యాణ దుర్గం ఆర్ ఎం డిపో మేనేజర్ ను వివరణ అడగగా కళ్యాణదుర్గం నుంచి కనేకల్ కు బస్సులు రావని ప్యాసింజర్లు లేరని కలెక్షన్లు లేవని అందుకే తీసేసామని చెప్పారు, కళ్యాణదుర్గం నుండి డైరెక్ట్ గా కనేకల్ క్రాస్ మీద నుండి బళ్లారి కి మాత్రం తోలుతున్నారు. కనేకల్ క్రాస్ మీదుగా వెళుతున్న బళ్లారి బస్సులను కనేకల్ గ్రామంలో ఇది వరకు వచ్చేవి,ఇప్పుడు అవి కూడా రాకుండా పోయాయి, కనేకల్ ప్రజలు ఇక బస్సులు కనేకల్ గ్రామంలోకి రావడం లేదని తెలిసి కనేకల్ నుండి ఆటోలో కింద మీద పడి బళ్లారికి వెళ్లేవారు, కళ్యాణదుర్గం కు వెళ్లేవారు, కనేకల్ క్రాస్ కు వెళ్లి అచ్చట నుండి వేరే బస్సుల ద్వారా ఆటోల ద్వారా వెళ్లవలసి పరిస్థితి వచ్చింది. ఇంకా అనంతపురం వెళ్లే వారైతే ఇంక చెప్పనవసరం లేదు, కనేకల్ నుంచి ఉరవకొండకు వెళ్లి ఉరుకొండ నుంచి అనంతపురంకు, కనేకల్ నుంచి కళ్యాణ్ దుర్గం నుంచి అనంతపురంకు వెళ్ళవలసి వస్తోంది, ఇంకా హిందూపురంకు అయితే కనేకల్ నుంచి క్రాస్ కు వెళ్లి క్రాస్ నుంచి కళ్యాణదుర్గం వెళ్లి హిందూపురం కి వెళ్ళవలసి వస్తుంది, ఇంకా బెంగళూరు బస్సులు అంతే, కనేకల్ పట్టణంకు రానురాను బస్సులులేక చాలాఇబ్బందులు పడుతున్నారు. ముసలివారు గర్భవతులు పిల్లలు పెద్దలు అందరూ ఆర్టీసీ బస్సులు సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు.10 సంవత్సరాల నుండి ఈ కనేకల్ గ్రామానికి ఆర్టిసి బస్సుల గ్రహణం పట్టిందని ప్రజలు చెబుతున్నారు. ఇకనైనా అనంతపురం డిపో వారు, కళ్యాణదుర్గం డిపో వారు,ఉరవకొండ డిపో వారు కూటమి ప్రభుత్వం వారు కనేకల్ పట్టణ ప్రజల పైన స్పందించి ఆర్టీసీ బస్సులను యధావిధిగా బస్సు సర్వీసులను ప్రారంభించాలని కనేకల్ మండల ప్రజలు కోరుతున్నారు.

చంద్రశేఖర్ మృతి వైకాపాకు తీరని లోటు

-నివాళులర్పించిన వైకాపా నాయకులు వేణురెడ్డి

లేపాక్షి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న వేణురెడ్డి

మండలంలోని మానేపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చంద్రశేఖర్ మృతి పార్టీకి తీరని లోటని వైకాపా నాయకులు పేర్కొన్నారు. చంద్రశేఖర్ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే హిందూపురం వైకాపా నాయకులు వేణురెడ్డి, వైకాపా మండల కన్వీనర్ నిస్సార్అహ్మద్, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, తదితరులు మానేపల్లికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరుపున కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రఘునాథరెడ్డి, చంద్రప్ప, ఎంపిటిసి నాగరాజు, ప్రభాకర్గౌడ్, కిష్టప్ప, నాయనపల్లి తిప్పన్న, చోళసముద్రం ఉపచర్పంచు చంద్రమోహన్, ఆన్సర్, ఫక్రుద్దీన్, రామాంజి, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో...761 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేల సాయం

-ఆటో డ్రైవర్ల సేవలో...గోరంట్ల తెలుగు తమ్ముళ్లు
-సంఘీభావంగా ఆటోలతో ర్యాలీ నిర్వహించిన ఆటో డ్రైవర్లు
-ఆటో నడిపి సంఘీభావం తెలిపిన...గోరంట్ల టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నిమ్మల శ్రీధర్, నరేష్

గోరంట్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఆటో నడుపుతున్న మండల కన్వీనర్

ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్ల ఖాతాల్లో 15 వేల చొప్పున ప్రభుత్వం డబ్బులు జమ చేసింది. డ్రైవర్లకు ఆర్థిక సాయం కింద "ఆటో డ్రైవర్ల సేవలో" పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈసందర్భంగా పెనుకొండ పట్టణంలో శనివారం నిర్వహించిన ఆటో ర్యాలీలో గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీకన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆటోనడిపి తనసంఘీభావాన్ని తెలియజేశారు. ఆయనతో పాటు గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు నరేష్ తదితరులు ఈ ర్యాలీలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నిర్మల శ్రీధర్, నరేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,90,996 మంది డ్రైవర్లకు ఈ లబ్ధి చేకూరనుందని, పెనుకొండ నియోజకవర్గం వ్యాప్తంగా 761 మందికి 1,14,15,000 రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. పెనుకొండలో రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాలతో వై జంక్షన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు పెద్దఎత్తున ఆటోలతో ర్యాలీగా బయలు దేరి అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్టీసి రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, సగర కార్పోరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, ఆర్డీఒ ఆనందరావు, డిఎస్పి నర్సింహప్ప, ఆర్టీఒ, అధికారులు, కార్పోరేషన్ డైరెక్టర్లు, నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఆర్థిక సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం రూరల్ మండల పరిధిలోని కామక్క పల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు కుమార్తె భవానికి వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు వివరాలు ఇలా ఉన్నాయి బాధితురాలు భవాని గత కొంతకాలంగా అపెండిసైటీస్ వ్యాధితో బాధపడుతున్నది విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులతో కలసి ఆర్థిక సాయం అందజేసారు. బాధితులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఎవరు అధైర్య పడవద్దు అని సూచించారు.

ప్రోటోకాల్ పాటించనప్పుడు బిల్లులు ఎందుకు పాస్ చేయాలి

అధికారులను ప్రశ్నించిన కౌన్సిలర్లు

పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ప్రోటోకాల్ పాటించనప్పుడు బిల్లులు ఎందుకు పాస్ చేయాలని అధికారులను కౌన్సిలర్లు ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ మాతంగి తిప్పన్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్లు మాట్లాడుతూ, మేము వైసిపి కాబట్టి మాకు ప్రోటోకాల్ పాటిస్తూ ఏ విషయమైనా తమకు సమాచారం ఇవ్వడం లేదని మండిపడ్డారు. దీంతో కొద్దిసేపు కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. అనంతరం టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి మాట్లాడుతూ, మర్యాద ఇవ్వనప్పుడు గద్దె దిగడం శ్రేయస్కరం అని సలహా ఇచ్చాడు. నిన్ను మేము అడగలేదని అధికారులను అడుగుతున్నామని మెజార్టీ ఉంది కాబట్టి మేము కొనసాగుతామే తప్ప దిగిపోమని పేర్కొన్నారు. కౌన్సిలర్ సూర్య గౌడ్ మాట్లాడుతూ 2020లో ఈ మున్సిపాలిటీ రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉండేదని ఇప్పుడు అట్టడుగు ర్యాంకులో ఉండడం సిగ్గుచేటు అన్నారు. కమిషనర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, గతంలో ఏమి జరిగిందో తనకు తెలియదని ఇప్పటినుంచి ప్రోటోకాల్ పాటిస్తామని ఇకపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 20 వార్డులు ఉన్న మున్సిపాలిటీని 27 వార్డులుగా విభజించడం జరిగిందని అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలుపవచ్చు అన్నారు. రేపు ఆదివారం అయిన అభ్యంతరాలు సలహాలు స్వీకరిస్తామని కమిషనర్ తెలిపారు. కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, పారిశుద్ధం, త్రాగునీరు, రహదారులు, వీధి దీపాలు తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింలు, సానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అండగా ప్రభుత్వం

గుత్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మాట్లాడుతున్న గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు అండగా ఉండేందుకై వాహన మిత్ర పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే జయరాం తనయుడు, గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. గుత్తి పట్టణంలో శనివారం ఆయన ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో 258 మంది ఆటో డ్రైవర్లు, గ్రామీణ ప్రాంతాల్లో 258 మంది ఆటో డ్రైవర్లకు ఈ ఈ పథకం అమలైందన్నారు. మొత్తం మీదుగా 516 మంది ఆటో డ్రైవర్లకు 77.40 లక్షల రూపాయల నిధులను డ్రైవర్కు 15 వేల చొప్పున వారి ఖాతాలలో జమ అవుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే గాంధీచౌక్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బార్మియా, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా, ఎంపిడిఒ ప్రభాకర్నాయక్, టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, ఆటోడ్రైవర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అప్పుల బాద తాళలేక రైతు ఆత్మహత్య

బెలుగుప్ప, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మృతి చెందిన రైతు కురుబ పోతన్న

బెళుగుప్ప మండలం ఎలగాలవంక గ్రామానికి చెందిన కురుబ పోతన్న(71) అప్పుల బాద తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. అను తనుకు ఉన్న 7 ఎకరాల వ్యవసాయ పొలంలో బోర్లు వేయించడానికి, పంటలు కోసం సుమారు 25,00,000 రూపాయులు అప్పులు చేసి, సరైన పంటలు రాక చేసిన అప్పులు ఎలా తీర్చలో తెలియక విషపు గుళికలు మింగి చికిత్స నుండి కోలుకోలేక మృతి చెందినట్లు మృతుని భార్య కురుబ పార్వతమ్మ, ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సమస్యలపై అక్టోబర్ 7న విజయవాడలో జరిగే ప్యాప్టో పోరుబాటను విజయవంతం చేయండి

- జిల్లా ప్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, ప్యాప్టో బెలుగుప్ప మండల నాయకులు

పోస్టర్లను విడుదల చేస్తున్న ప్యాప్టో నాయకులు

బెలుగుప్ప, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై విజయవాడలో ప్యాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ 7న జరిగే చలో విజయవాడ ప్యాప్టో పోరుబాట కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బెలుగుప్ప మండలంలో జిల్లా ప్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, బెలుగుప్ప ప్యాప్టో నాయకులు చెక్కే తిప్పేస్వామి, నరేష్, అర్జున్లు పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి శనివారం ప్యాప్టో పోరుబాట పోస్టర్లు, పాంప్లెట్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్యాప్టో నాయకులు మాట్లాడుతూ.. ప్యాప్టో పోరుబాట కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసమూర్తి, వెంకట సురేష్, సూర్యనారాయణ, తిప్పేస్వామి, వేణుగోపాల్, ప్రభాకర్, హుస్సేన్ పీరా, మోహన్, రాము, నాగేంద్ర, లక్ష్మిపతి, సూర్యనారాయణ నాయక్, జనార్ధన్, హరికృష్ణ తదితర ప్యాప్టో నాయకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బాషా ఒక్కసారి చెబితే వందసార్లు చెప్పినట్టు

-హీరో రజనీకాంత్ స్టైల్‌ను అనుకరించిన ఎమ్మెల్యే

గుంతకల్లు, అక్టోబర్ 4 ప్రభాతవార్త

హీరో రజనీకాంత్ స్టైల్‌ను అనుకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ స్టైల్‌ను అనుకరిస్తూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నవ్వులు పూయించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం శనివారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ బాషా చిత్రంలోని ఆటోవాన్ని ఆటోవాన్ని పాటకు డ్యాన్స్ చేయాలని ఉందని మనసులో మాట చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లోఇచ్చిన వాగ్దానాలను "ఒక్కసారి చెబితే వందసార్లు చెప్పినట్టు" ప్రతి పథకం తూచా తప్పకుండా అమలు చేశారని కొనియాడారు. ఖాకీ షర్టును ఒక చేతితో వెనక్కి అంటూ రజనీకాంత్ స్టైల్‌ను అనుకరించారు. దీంతో వేదికపై ఉన్న అధికారులు, కూటమి నాయకులు, ఆటో డ్రైవర్లు చప్పట్లు కొడుతూ సరదాగా నవ్వుకున్నారు. ఇదిలా ఉండగా అంతకు ముందు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి కూడా సరదాగా ఖాకీ షర్టులో ఓ పాటకు డ్యాన్స్ చేస్తూ ఆటో డ్రైవర్లను ఉత్తేజపరిచారు.

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల అమలు

-ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి సిఎం శ్రీకారం

లేపాక్షి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపిపి ఆనంద్కుమార్లు పేర్కొన్నారు. శనివారం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లికి వందనం పథకంలో భాగంగా ప్రతి విద్యార్థి తల్లి ఖాతాకు 15 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఆటో డ్రైవర్ సేవలో పథకం అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది ఆటో డ్రైవర్ల ఖాతాల్లోకి 15 వేల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 435కోట్లు విడుదలచేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు, డిప్యూటి సిఎం పవన్కళ్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలు అన్నింటిని అమలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సూర్యప్రకాష్, సిటీ ఆంజనేయులు, అంగడి అంజి, గంగిరెడ్డి, ఈడిగ రమేష్, షేక్షావలి, గోవిందు, గలిబిపల్లి శివశంకర్, బయన్నపల్లి రవి, బ్యాంకు నాగరాజు, అనిల్, జయరాం, గంగాధరప్ప, ఎన్ఆర్ నాగరాజు, ఆటో డ్రైవర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డిపల్లిలో పోలీసుల పల్లెనిద్ర

పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ సిఐ జనార్ధన్

లేపాక్షి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని సోమిరెడ్డిపల్లి గ్రామంలో హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి గ్రామస్తులతో సమావేశమై ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో సమస్యలు సృష్టించే వారు ఎవరైనా ఉన్నారా అని ఆరా తీశారు. ఆస్తి తగాదాలను గ్రామ పెద్దల సమక్షంలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, మహిళల భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆత్మహత్యల ధోరణిపై మహిళలకు వివరించారు. తమ పిల్లల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి వివరాలను పోలీసులకు తెలపాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజల సహకారంతో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సిఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చెన్నప్ప, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కులగణన కోసం ఉద్యమిద్దాం ఇది మన హక్కు

మొదటిపేజీ తరువాయి... కూటమి వెనకడుగు వేస్తే మనమంతా ఏకమై ఉద్యమించాలని జగదీష్ పిలుపు నిచ్చారు. ఈ సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ,నగర మేయర్ వసీం మహమ్మద్ లు మాట్లాడారు. రాష్ట్ర వృత్తి దారుల కార్యనిర్వాహక అధ్యక్షులు సి. లింగయ్య వందన సమర్పన చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు చిరుతల మల్లికార్జున, జె. రాజారెడ్డి , సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి,సంజీవప్ప, ఎన్. శ్రీరాములు,బి.కెశవరెడ్డి, పి రామకృష్ణ,తలారి నారాయణస్వామి, ఏ. పద్మావతి, బి.గోవిందు జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రమణయ్య, సంతోష్ కుమార్, శ్రీశైలం రాజేష్ గౌడ్, సంతోష్ కుమార్, కుళాయిస్వామి, వై. ఎల్. రామాంజనేయులు,రమేష్, నాగార్జున, మల్లికార్జున, పెద్దయ్య చిన్నప్ప యాదవ్ ఐఎఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు, ఐఎవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేష్, కౌలు రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శి తలారి రామాంజనేయులు, నీళ్లపాల్ల రామకృష్ణ,అనంతపురం మండల సిపిఐ కార్యదర్శి జి. నరేష్, సహాయ కార్యదర్శి కె.దుర్గప్రసాదు, రాప్తాడు మండల కార్యదర్శి రవీంద్ర, ఏఐటియుసి నగర అధ్యక్ష, కార్యదర్శి చిరంజీవి, కృష్ణుడు, మాజీ మేయర్ రాకేపరశురాం, మాజీఉర్దూఅకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, వైయస్సార్సీపీ నాయకులు మీసాల రంగయ్య, కెవిరమణ, బీసీసంక్షేమ సంఘం నాయకులు రమేష్ గౌడ్, యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు సాకే హరి ,వడ్డెర్ల సంఘం నాయకులు వడ్డే జయంత్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు దాదా గాంధీ,బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్ఆర్ నాగభూషణం, బహుజన పార్టీ నాయకులు శ్రీరాములు, మైనారిటీ నాయకులు మైనుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన ప్రతి హామీను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం..!

-ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూటమి నేతలు-నియోజకవర్గంలో 808 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.21 కోట్లు ప్రయోజనం-ఆటో, మ్యాక్సీ కాబ్, మోటార్ క్యాబ్‌లతో పట్టణంలో భారీ ప్రదర్శన

మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందిస్తున్న అధికారులు, కూటమి నాయకులు

ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతిహామీను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని కూటమి పార్టీల నాయకులు అన్నారు. రాష్ట్రంలోని ఆటో, మాక్సీ కాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాది 15,000 రూపాయల ఆర్థిక సాయం అందించే ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నాయకులు అనంతపురం జిల్లాలోని 9,275 మంది ఆటో డ్రైవర్లకు సంబంధించి 13,91,25,000 రూపాయలు విలువైన మెగా చెక్కును ఆవిష్కరించి ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాలకు చెందిన 808 మంది ఆటో డ్రైవర్లకు 1,21,20,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇప్పటికే సూపర్-6 హామీలను అమలు చేయడంతోపాటు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభిస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇబ్బందులు పడుతున్న ఆటో, మాక్సీ కాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఈ పథకం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతోందన్నారు. రా ష్ట్రంలో 2,90,699 మంది డ్రైవర్లకు ఏటా ప్రభుత్వం ఏటా 436 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. అర్హులై ఉండి లబ్దిదారుల జాబితాలో లేకపోయిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారిని కూడా ప్రభుత్వం లబ్దిదారుల జాబితాలో చేర్చుతుందన్నారు. అంతకు ముందు ఆటోలతో పట్టణంలో భారీ ప్రదర్శన జరుగగా కార్యక్రమం జరుగుతుండగానే ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ అయి మెసేజులు రావడంతో ఆటో డ్రైవర్ల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఇంచార్జ్ ఎంపీడీవో శంకర్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌బాబు, అనంతపురం ఎక్స్‌ఫోర్స్‌మెంట్ ఎంవీఐ మనోహర్‌రెడ్డి, సీఐ మహానంది, టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, నూతేటి వెంకటేష్, మారెయ్య, బోదపాటి గోవిందు, సుంకరత్నమ్మ, చాకలి నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, ప్యారం కేశవానంద, యేళ్ల తిమ్మప్ప, నాగేంద్ర, డాక్టర్ నాగభూషణ, చాబాల ఎర్రిస్వామి, దేవేంద్ర, వరప్రసాద్,

ప్రొబిషనరీ ఎస్ఐలతో సమావేశమైన ఎస్పీ

జిల్లా స్పెషల్ బ్రాంచి మరియు ప్రొబేషనరీ ఎస్సైలతో సమావేశ దృశ్యం

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యాలయం ప్రాంతంలో ఉన్న సమావేశం భవనంలో శనివారం ప్రొబిషనరీ ఎస్సైలతో జిల్లా ఎస్పీ పి జగదీష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో ఎలా వ్యవహరించాలి, ప్రజలకు మెరుగైన సేవలు ఎలా అందించాలో దిశానిర్దేశం చేశారు. అలాగే నిత్యం అప్రమత్తంగా ఉంటూ తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఎస్బీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.విధుల్లో పారదర్శకత, నిజాయితీ, నిష్పక్షపాతం, అంకితబావంతో పాటు ప్రజలకు సేవచేయడం ముఖ్యమని ప్రొబేషనరీ ఎస్సైలకు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న స్పెషల్ బ్రాంచి సిబ్బంది తో జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. మట్కా, పేకాట, నిషేధిత గుట్కా పదార్థాల విక్రయాలు/ అక్రమ రవాణాలపై ప్రత్యేక దృష్టిసారించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలన్నారు. జిల్లాలో ఫ్యాక్షన్ మరియు శాంతిభద్రతలు సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు ఫీల్డ్ డ్యూటీలకు వెళ్లే జిల్లా ఎస్పీ సిబ్బందికి మరియు స్పెషల్ పార్టీ పోలీసులకు జత షూస్ చొప్పున ఎస్పీ అందజేశారు. ఈసమావేశంలో స్పెషల్ బ్రాంచి సి.ఐ లు ధరణీ కిశోర్, క్రాంతి కుమార్, ఎస్సై వెంకటక్రిష్ణ, ప్రొబేషనరీ ఎస్సైలు మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్పీ హెడ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

భాషాపండితుల పదోన్నతుల పై హర్షం

- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

పదోన్నతులపై వినతిపత్రం అందజేస్తున్న నల్లపల్లి విజయ్ భాస్కర్

రాష్ట్ర వ్యాప్తంగా డిఇఓ పూల్‌లో ఉన్న 1209 మంది భాషా పండితులకు తెలుగు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పించి వారి జీవితాల్లో ఆనందం నింపడం హర్షనీయం అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాల నుండి బాషాపండితులకు శాశ్వత స్థానాలు లేకపోవడం వల్ల డిఇఓ పూల్‌లో ఉండి ఒకచోట పని చేస్తూ మరొకచోట జీతం తీసుకుంటూ ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. గతంలో జరిగిన బదిలీల్లో భాషా పండితులకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (పిఎస్‌హెచ్‌ఎం) పోస్టులో నియమించారని ప్రస్తుతం అదే పోస్టులో కొనసాగుతూ తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతులు ఇవ్వడం సంతోషకరం అని ఇందుకు సహకరించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్‌కి, కమిషనర్ విజయరామరాజుకి ధన్యవాదాలు తెలిపారు. గతంలో భాషపండితుల పదోన్నతుల విషయంలో ఎస్ఎల్‌టిఎ రాష్ట్ర అధ్యక్షులు అంకాల కొండయ్య, ఆదిశేషయ్యలతో కలిసి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్‌ని కలవడం జరిగిందని, ఆ రోజే భాషా పండితులకు సంబంధించిన ఫైల్‌ను తెప్పించుకొని వీలయినంత త్వరగా సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఇచ్చిన స్పష్టమైన హామీ ఫలితంగా ఈ రోజు పదోన్నతులు రావడం జరిగిందన్నారు.

మహా ధర్నా వాయిదా

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న హరినాథ్ రెడ్డి

దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎ రెన్యూవల్ కోసం చేపట్టనున్న మహా ధర్నాను వాయిదా వేస్తున్నట్లు ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఢిల్లీ పెద్దల నుంచి ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్, మంచు ఫెరర్‌కి పిలుపు రావడం వలన సంస్థకు అనుకూలమైన నిర్ణయం వస్తుందని ఆశిస్తూ, అదేవిధంగా మీరు ధర్నాలు ర్యాలీలు ఎందుకు చేస్తారు కొద్ది రోజులు వేచి చూడండి అని పోలీస్ శాఖ వారు తెలియజేసినట్లు వారు తెలిపారు. ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు అయితే త్వరలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తాం లేదా ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు కానీ ఎడల ధర్మపోరాటం చేద్దాం అని తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి రాజేష్, సింగనమల నియోజకవర్గం అధ్యక్షులు నామాల ఈశ్వర్, మాల మహానాడు అనంతపురం జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత సేవ అధ్యక్షులు యల్లుట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన తెదేపా నాయకులు

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న టిడిపి నాయకులు

కూడేరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జోడి లింగాల శ్రీసంగమేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో శనివారం జరిగిన చోళసముద్రం ఎరికల ఈశ్వరయ్య కుమారుడు రాజు, శ్రీలక్ష్మి వీరి వివాహ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరిలు ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు టీడీపీ మండల కన్వీనర్, చోళసముద్రం మురళి, ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య, చోళ సముద్రం సర్పంచ్ భర్త వడ్డే రాజు, అరవకూరు పుట్టానరేష్, చోళ సముద్రం చంద్రబాబు నాయుడు, ముద్దలాపురం జనార్దన, వన్నూరప్ప, నాగభూషణం, నటరాజ తదితరులు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వరదవులను ఆశీర్వదించారు.

వ్యాపారవేత్త మృతి

యాడికి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని చందన రైల్వే గేటు సమీపంలో వ్యాపారవేత్త స్వాతి సూర్యప్రకాష్ గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఓ యజమాని వద్ద గుమస్తాగా పనిచేస్తూ అంచలంచెలుగా అభివృద్ధి చెంది, పలువురికి ఉపాధి కల్పిస్తూ ప్రజల్లో సౌమ్యుడిగా పేరొంది ఒకవైపు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మరోవైపు భక్తి తత్పరతను చాటుతూ వినాయక ఆలయంలో అర్చకత్వం వహిస్తూ ప్రతి ఒక్కరికి తలలో నాలుకలా వ్యవహరించేవారు. ఆయన మృతి పట్ల ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు, శ్రామికులు, బడుగు బలహీన వర్గాల వారు పెద్దఎత్తున తరలివచ్చి ఆయన ఆత్మకు శాంతికలగాలని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఆదినారాయణ

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కు పూల బొకేను అందిస్తున్న ఎం.ఆదినారాయణ

శింగనమల, అక్టోబర్ 4 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం నూతన కలెక్టర్ ఓ.ఆనంద్‌ను ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రట వ్యాప్తంగా నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి ఛాంపియన్ మునీంద్ర, ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ పాలనలో ప్రజలంతా సుభిక్షం

- టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్
- పామిడిలో ఆటోడ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం

చెక్కును ఆవిష్కరిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

పామిడి, అక్టోబర్ 04 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారాధ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. అధికారులు కూటమి పార్టీల శ్రేణులు ఆటోడ్రైవర్ల మధ్య శనివారం ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మండలంలోని ఆటోడ్రైవర్లకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.36.60 లక్షల చెక్కును ఆవిష్కరించారు. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు ముందుకేసి డ్రైవర్ల సంక్షేమం కోసం ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించి అర్హులైన ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున వారంతా ఖాతాల్లో జమ చేస్తూ వారంతా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అన్నివిధాల చర్యలు చేపట్టిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం అరకొరగా రూ.10 వేలను జమ చేసిన తదనంతరం వివిధ రకాల పన్నుల రూపంలో ముక్కుపిండి లాగేసుకుని చివరి ఏడాదిలో వాహనమిత్ర ఊసే లేకుండా చేసిందని ఆరోపించారు. అన్నివర్గాల సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం అని గుమ్మనూరు ఈశ్వర్ వెల్లడించారు. అంతకుముందు ఎన్డీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలత నివాళులు అర్పించిన అనంతరం ఆటోడ్రైవర్లు తమ తమ ఆటోలతో ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, టిడిపి నాయకులు కత్తిమల ప్రభాకర్‌చౌదరీ, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, గౌస్‌ఫీర, సురేష్‌రెడ్డి, బొమ్మా మోహన్, మహమ్మద్‌రఫీ, పల్లె శ్రీనివాసులు, వడ్డే సుధర్శన్, ఓబుళాపురం వెంకటేష్, హమాలీ గోపాల్, నిరంజన్, వంకరాజుకాల్వ లక్ష్మీనారాయణ, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

మ్యాజిక్ డ్రైన్ నిర్మాణ పనుల పరిశీలన

మ్యాజిక్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

పామిడి, అక్టోబర్ 04 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ పరిదిలోని నాయిబ్రాహ్మణ కాలనీలో జరుగుతున్న మ్యాజిక్ డ్రైన్ నిర్మాణ పనులను శనివారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం డైరెక్టర్ షణ్ముఖకుమార్ పరిశీలించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద రూ.61.640 వేల వ్యయంతో చేపడుతున్న మ్యాజిక్ డ్రైన్ నిర్మాణ పనులను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఎంపిడిఓ తేజోష్ణ, ఏపిఓ ఆదినారాయణమ్మ, ఈసి, టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు

సభలో మాట్లాడుతున్న ఏపిఓ పోలేరయ్య

కూడేరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రాబోయే ఆర్థిక సంవత్సరం 2026-27 లో ఉపాధి పనులు చేపట్టడం కొరకు పనుల గుర్తింపు, ప్రణాళిక ప్రక్రియపై శనివారం కూడేరు మండల పరిధిలోని తిమ్మాపురం, చోళసముద్రం జల్లిపల్లి గ్రామపంచాయతీలలో గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఏపీఓ పోలేరయ్య ఈసీ రాజేష్ కుమార్ సంబంధిత గ్రామపంచాయతీల సాంకేతిక సహాయకులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది ప్రజలు ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ వెంకటరమణకు ఘన స్వాగతం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం విచ్చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ వెంకటరమణ అనంతపూర్‌కు విచ్చేసిన సందర్భంగా అనంతపురం ఇంజనీరింగ్ కాలేజ్ కాలేజ్‌లో నిర్వహించిన సమావేశంలో వెంకటరమణని శాలువ, పుష్పగుచ్చంతో మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో స్టేట్ కోఆర్డినేటర్ కుసుమ పుల్లా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కె.సుబ్బారెడ్డి, జిల్లా సెక్రటరీ రవి శంకర్ ప్రసాద్, గాజుల చంద్ర, మధుసూదన్ రెడ్డి, అన్వర్, సుగుణాకర్, రామ చంద్ర రెడ్డి,రఘునాథ్ రావ్,నారాయణరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ వెంకటరమణను సన్మానిస్తున్న దృశ్యం

నేటి నుంచి ఆర్డిటి స్టేడియంలో జర్నలిస్టుల క్రికెట్ పోటీలు

విలేకర్లతో మాట్లాడుతున్న నిర్వాహకులు

అనంతపురం సిటీ, అక్టోబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం శివారులోని ఆర్‌డిటి స్టేడియంలో ఈనెల 5వ తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు నాలుగు రోజులు పాటు జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జర్నలిస్ట్ క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయని జే శ్యామ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జగదీష్‌లు వెల్లడించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కమిటి సభ్యులు అనంతపురం క్రీడా మైదానంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని వెల్లడించారు. ఈ క్రికెట్ టోర్నీకి రాష్ట్రం లోని 13 జిల్లాల జర్నలిస్టులు అందరూ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. నిత్యం ఎంతో పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులు అలా సరదాగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ ఒకే వేదిక పైకి రావటం అందుకు అనంతపురం వేదిక కావడం సంతోషకరమన్నారు. మునుపెన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా అనంతపురం జిల్లాలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలు లీగ్ పద్ధతిలో జరుగుతాయన్నారు. కాగా శనివారం అనంతపురం క్రీడ మైదానాన్ని జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తదితర ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జగదీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు కోసంకి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జయిని ఋణం తీర్చుకున్నంత సంతోషపడ్డాను

తరిమెల అమర్నాథ్ రెడ్డి

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 4,(ప్రభాతవార్త)

రక్తదాన సేవా కార్యక్రమంలో మానవతా రక్తదాతల సంస్థ తనదైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుంచి మంచి గుర్తింపు సంపాదించుకుంటుంది. ఎక్కడో దూర ప్రాంతం నుంచి పుట్టపర్తి సత్యసాయి ఆసుపత్రికి వచ్చి రక్తం కోసం ఇబ్బంది పడుతున్న 8 ఏళ్ల అమ్మాయికి రక్తదానం చేయించడంలో మానవత రక్తదాతల సంస్థ కన్వీనర్ తరిమెల అమర్నాథ్ రెడ్డి , ఇతర మిత్రబృందం ప్రత్యేక కృషి చేసింది. ఇందులో భాగంగా తరిమల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ 1972 లో ఉజ్జయిని విక్రమ్ యూనివర్సిటీలో ఎం. ఏ చేశాను. 53 ఏండ్ల తరువాత ఉజ్జయిని నుంచి పుట్టపర్తి సత్యసాయి హాస్పిటల్ లో హార్ట్ ఆపరేషన్ కు వచ్చిన చంచల్ అనే ఎనిమిదేండ్ల అమ్మాయికి అవసరమైన 4 యూనిట్స్ వో నెగెటివ్ రక్తం అక్టోబర్ 5వ తేదీన దాతలతో ఇప్పించడం ఒక మధుర జ్ఞాపకం అన్నారు.ఉజ్జయిని పాప అంటూనే మా పాప అనే భావం కలిగింది. ఉజ్జయిని ఋణం తీర్చుకునే అవకాశం యిలా వచ్చినందుకు ఎంతో సంతోషం అయిందని తరమర అమర్నాథ రెడ్డి అభిప్రాయపడ్డారు. మానవతా రక్తదాతల బృందం కో కన్వీనర్,సలీమ్ మాలిక్, మానవతా రక్తదాతల సంస్థ కన్వీనర్ తరిమెల అమరనాథ్ రెడ్డి, డోనార్ చంద్ర, చంద్రయాన్ సంస్థ, కపిల్ చవహాన్, చంచల్,డోనార్ నరేంద్ర, డోనార్ హరి, డోనార్ రాహుల్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రుషిశృంగముని జ్ఞాపకార్థం అన్నదానం

భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల మరువకొమ్మమ క్రాస్ వద్ద శనివారం రుషిశృంగముని, రంగరాయల వారి జ్ఞాపకార్థం 14వ వారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్ యాదవ్ మాట్లాడుతూ.. శింగనమల గ్రామవాసి గుర్రప్ప రమేష్, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం రమేష్‌కు శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శివపురం పెద్ద వెంకటప్ప, ఆదినారాయణ, రుషిమయ్య, ఎం.ఆదినారాయణ, ఈరన్న, నారాయణస్వామి, గంపయ్య, శేషు, ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపి కార్యకర్తను పరామర్శించిన ఆలూరు

సంజీవయ్యను పరామర్శిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నమట్ల గొంది గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్త గాండ్ల సంజీవయ్య అనారోగ్యంతో ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నాడని తెలిసి శనివారం వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైఎస్ఆర్‌సిపి శ్రేణులు పాల్గొన్నారు.

హంద్రీ-నీవా కాలువలో వ్యక్తి గల్లంతు

ఆత్మకూరు అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరు వద్ద గల హంద్రీ నీవా కాలువలో పంపనూరు తాండా గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ నాయక్ శనివారం గల్లంతుయైనట్లు స్థానిక పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు లక్ష్మీనారాయణ నాయక్ ఇంటి వద్ద చిన్నపాటి గొడవ పడినట్లు తెలుస్తుందని,దీంతో మనస్థాపానికి గురై హంద్రీనీవా కాలువలో పడినట్లు తెలిపారు.కాలువలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వ్యక్తి కనపడలేదన్నారు.గల్లంతైన వ్యక్తి అచూకి కోసం గాలిస్తున్నామని తెలిపారు.

వైభవంగా దుర్గామాత దేవి ముగింపు ఉత్సవం

అనంతపురం రూరల్, అక్టోబర్ 04 ప్రభాతవార్త

దుర్గామాత ఊరేగింపు సందర్భంగా జ్యోతులు పట్టుకున్న బాలికలు

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ ఆంజనేయ స్వామి నుంచి మెయిన్ రోడ్డుకు వచ్చే రహదారిలో దసరా పండగ సందర్భంగా దుర్గామాత దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గత 13 రోజులుగా అమ్మవారికి విష్ణ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి, చివరి రోజైన శనివారం అమ్మవారిని అంగరంగ వైభోగంగా ముగింపు ఉత్సవం నిర్వహించి గ్రామంలోని వీధులలో ఊరేగింపు చేసి గ్రామంలోని ప్రజలందరికీ అమ్మవారిని దర్శించుకునే భాగ్యం ఏర్పాటు చేసి అమ్మవారి తీర్థప్రసాదాలను ప్రజలందరికీఅందజేశారు. అమ్మవారిఊరేగింపుసందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకుగ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్న దానం ఏర్పాటు చేసి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులం దరికీ అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకునితీర్థప్రసాదాలుస్వీకరించారు.

రైతులకు కావాల్సినంత యూరియా వస్తుంది

- ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్.

అనంతపురం రూరల్, అక్టోబర్ 04 ప్రభాతవార్త

యూరియా స్టాక్ రిజిస్టరు పరిశీలిస్తున్న ఏడిఏ

అనంతపురం జిల్లాకు రైతులకు కావలసినంత యూరియాను రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందని ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లాకు కోరమండల్ కంపెనీకి చెందిన యూరియా 1009.495 మెట్రిక్ టన్నులు రావడం జరిగిందని, వచ్చిన యూరియా స్టాక్ ను పరిశీలించడం జరిగిందని అందులో మార్క్ ఫెడ్ కు 520 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్లకు మన గ్రోమోర్ సెంటర్ ల కు489.495 మెట్రిక్ టన్నులు ఈ యూరియా అనంతపురం జిల్లా గౌరవ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

అంగరంగ వైభవంగా దుర్గామాత ఊరేగింపు

- భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గ్రామ సర్పంచ్, వైసీపీ నాయకుడు.

అనంతపురం రూరల్, అక్టోబర్ 04 ప్రభాతవార్త

దుర్గామాత ఊరేగింపు సందర్భంగా అన్నదానం నివసిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ మసీదు సమీపంలో దసరా పండగ సందర్భంగా దుర్గామాత దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గత 13 రోజులుగా అమ్మవారికి విష్ణ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి, చివరి రోజైన శనివారం అమ్మవారిని అంగరంగ వైభోగంగా గ్రామంలోని వీధులలో ఊరేగించారు. ఊరేగింపుసందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకుగ్రామసర్పంచ్ ఆంజనేయులు యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకుడు సుభహాన్ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం

- ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

అనంతపురం వైద్యం అక్టోబర్ 4 ప్రభాతవార్త

పుట్టపర్తి ఎమ్మెల్యే తో కలిసి ఆటోలో ప్రయాణిస్తున్న పత్తి చంద్రశేఖర్

సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వమని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. శనివారం కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు బాసటగా నిలుస్తూ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా ఆయన పుట్టపర్తి కలెక్టర్

అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వైఎస్.జగన్

- కదిరిలో ఆటోడ్రైవర్ సేవలో..పథకాన్ని ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే
- బాబు చిత్రపటానికి పాలాభిసేకం చేసిన డ్రైవర్లు

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

కదిరి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో ఆటో డ్రైవర్ సేవలో.. పథకాన్ని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఆటో డ్రైవర్లు ఆటోలతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసిపి పాలనలో ప్రజలను ఏ మాత్రం పట్టించు కోలేదని, అరాచక పాలన సాగించి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. గతంలో వైసిపి పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. వైఎస్ఆర్‌సిపికి కాలం చెల్లిందని, ఆ పార్టీని వచ్చే ఎన్నికల్లో ప్రజలు బంగాళాకాతంలో కలుపుతారన్నారు. ప్రతిపక్ష మోదా పార్టీ లేని వైఎస్.జగన్ అనేక అపద్దాలు చెబుతూ కాలం గడుపుపతున్నారని, జగన్‌ను ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు నమ్మేపరిస్థితులో లేరన్నారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు ఆటో డ్రైవర్ సేవలో పథకం ప్రారంభించి వారి ఖాతాల్లో రూ.15వేలు జమా చేశామన్నారు. ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీ చేపట్టడం సంతోషించ దగ్గ విషయమన్నారు. కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా 1297 మంది లబ్దిదారులకు మంజూరైనటువంటి రూ.1,94,55,000 చెక్కును ఎంపి, ఎమ్మెల్యే డ్రైవర్లకు అందజేశారు. అంతకు ముందు ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసాబాహుద్దీన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డా.పాలవల పవన్‌కుమార్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కమిషన్ సభ్యులు పర్వీన్ భాను, రవాణాశాఖ అధికారి వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారథి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకులు, ఆటోడ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే

వాహన మిత్ర పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం - ఎమ్మెల్యే అమిలినేని..

- ఆటో డ్రైవర్ల అందరూ లైసెన్సులు తీసుకోండి
- అర్హత ఉన్న ప్రతి ఆటో డ్రైవర్ కు 15వేల రూపాయలు ఆర్థిక సహాయం

కళ్యాణదుర్గం,అక్టోబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న అర్హత కలిగిన ఆటో డ్రైవర్ల అందరికీ వాహన మిత్ర పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏటా 15 వేల రూపాయలను అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే సురేంద్ర బాబుపేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటి కీ మహిళలకు ఉచితబస్సు ప్రయాణంఏర్పాటు చేయ డంతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడతారనే ఉద్దేశ్యంతో మంత్రుల సమావేశంలో ప్రత్యేకంగా చర్చించి ఆటో డ్రైవర్లకు ప్రతిఏడాది 15 వేల రూపాయలు అందించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటోడ్రైవర్ల సేవలో కూటమిప్రభుత్వం కార్యక్ర మాన్ని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి, ఎమ్మెల్యే సురేంద్రబాబు స్వయంగా ఆటో నడుపుతూ ఆటో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ప్రజా వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఆటోలను మైనర్లు నడుపుతున్నారని, అలాగె లైసెన్సులు లేకుండా కూడా చాలా మంది ఆటోలను నడుపుతున్నారని అందులో మార్పు రావాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. లైసెన్సులు తీసుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి అవసరమైన డబ్బులు కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం అందరికి సంక్షేమ పథకాలు అందిస్తోందని అందులో భాగంగానే ఆటో డ్రైవర్లకు ప్రతి ఏడాది వారికి కూడా ఆదుకోవాలని లక్ష్యంతో 15 వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేసిందని అన్నారు.కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 323 మంది లబ్ధిదారులకు లబ్ది చేకూరిందని వచ్చే ఏడాది ఈ సంఖ్య పెరిగేలా వాహన డ్రైవర్లు లైసెన్స్ తీసుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్ టీ ఓ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో కంబదూరు రామ్మోహన్ చౌదరి, ఆర్డిఓ వసంత బాబు,మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్,పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

గుంతకల్లు, అక్టోబర్ 4 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో పట్టణ కన్వీనర్ ఫజులు అధ్యక్షతన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా ఆటో డ్రైవర్ల ఇబ్బందులను గుర్తించి 15 వేలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1723 మందికి గాను 2.59 కోట్లను ఖాతాల్లో జమ చేశామన్నారు. పండుగ వాతావర ణంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. దేశ రాజకీయాలు ఆటోల్లోనే నడుస్తుంటాయని ఎమ్మెల్యే చమత్కరించారు. ప్రయాణీ కులు డ్రైవర్లకు అన్ని విషయాలు చెబుతుంటారన్నారు. డ్రైవర్లు మాత్రం కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని చెప్పాలని సరదాగా వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇప్ప టికే సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కు తుంద న్నారు. అంతకుముందు బీర ఎర్రగుడి సర్కిల్ నుండి ఆటోలతో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ఖాకీ చొక్కా ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, టిడిపి మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్నచౌదరి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, జెడ్‌పిటిసి కదిరప్ప, మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ సుగాలి లక్ష్మీదేవి, మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్, ఆర్డీఓ శ్రీనివాసులు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజాబాబు, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్, నాయకులు బండారు ఆనంద్, న్యాయ వాదులు కృష్ణారెడ్డి, హేమాద్రి, జనసేన సమన్వయకర్త మణికంఠ, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయు లు, నాగసముద్రం శ్రీదేవి, నాయకులు గుజరి మహమ్మ ద్ ఖాజా, తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, ఫ్రూట్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

బాలిక అపహరణ, బలవంతపు పెళ్లి

- నిందితునిపై ఫోక్సో కేసు నమోదు

యాడికి(తాడిపత్రి),అక్టోబరు4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలికను అపహరించి, బలవంతపు పెళ్లి చేసుకొని, అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై శనివారం యాడికి పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. మండల కేంద్రంలో 9వ తరగతి చదువుతున్న ఆ బాలికను అదే గ్రామానికి చెందిన బత్తుల క్రిష్ణారెడ్డి అనే 30 ఏళ్ల వ్యక్తి ప్రేమ పేరుతో వేధించేవాడని, ఈ నెల 3వ తేదీన తమ స్వగ్రామం నుంచి మండల కేంద్రంలోని తాను చదువుతున్న పాఠశాలకు ఉదయం బస్సులో వచ్చి బస్టాండులో దిగగా, అప్పటికే బస్టాండులో ఉన్న క్రిష్ణారెడ్డి సదరు బాలికను బలవంతంగా తన మోటారు సైకిల్‌పై ఎక్కించుకొని వెళ్లినట్లు, అరుస్తే చంపుతానని తనను బెదిరించినట్లు బాధిత బాలిక తన ఫిర్యాదులో పేర్కొంది. అదే మోటారు సైకిల్‌లో కసాపురానికి తీసుకొని పోయి బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని ఆ బాలిక తల్లిదండ్రులతో కలసి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కసాపురం సమీపంలోని ఓ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకొని పోయి తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ తర్వాత మరుగు దొడ్డికి వెళ్లాలని చెప్పి క్రిష్ణారెడ్డి నుంచి తప్పించుకొని గుంతకల్లుకు చేరుకున్నానని తన ఫిర్యాదులో వివరించింది. ఆ తర్వాత ఇతరుల సాయంతో యాడికి వరకు, అక్కడి నుంచి శనివారం ఉదయం 9 గంటలకు తన స్వగ్రామానికి చేరుకున్నానని, జరిగిన విషయాన్ని తన తల్లిదండ్రులకు వివరించడంతో యాడికి పోలీసు స్టేషన్‌కు వచ్చి నిందితునిపై ఫిర్యాదు చేసినట్లు ఆ విద్యార్థి వివరించింది. దీంతో మొదట బాలిక అపహరణ కింద నమోదు చేసిన కేసును ఫోక్సో కేసు కింద మార్పిడి చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం ఆర్థిక చేయూత

డ్రైవర్లను ఆదుకుంటాం-ఎంఎల్ఎ కాలవ

మాట్లాడుతున్న ఏమ్మెల్యే

రాయదుర్గం, అక్టోబర్ 04 ప్రభాతవార్త

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని తేరుబజార్ వద్ద శనివారం ఆయన ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల కోసం ప్రకటించిన "ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని" ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బళ్లారి రోడ్ లోనీ ఎన్టీఆర్ విగ్రహం నుండి తేరు బజారు వరకు నిర్వహించిన ఆటోల ర్యాలీలో పాల్గొన్నారు. తేరుబజారు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఒక్కో హామీని నెరవేరుస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఆటో కార్మికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. శ్రమజీవులకు నిర్దేశించిన ఇలాంటి మహోత్తర కార్యక్రమాన్ని రాయదుర్గంలో తాను ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. వైయస్ జగన్ ఆధ్వర్యంలో నాటి వైకాపా ప్రభుత్వం కేవలం 2.65 లక్షల మందికి ఏడాదికి రూ.265 కోట్లు పంపిణీ చేయగా... కూటమి ప్రభుత్వం సుమారు మూడు లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్ల రూపాయలు సాయం అందించడం గొప్ప విశేషమన్నారు. కష్టాన్ని నమ్ముకొని జీవిస్తున్న పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారన్నారు. ఆటో కార్మికుల విషయంలో వీలైనంత ఎక్కువ మందికి సహాయపడే విధంగా మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణయం తీసుకున్నారన్నారు. అభివృద్ధిని పట్టాలెక్కించడంతోపాటు సంక్షేమానికి ఎన్డీఏ ఆధ్వర్యంలోనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయన్నారు. అత్యధిక సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందన్నారు. పల్లె పండుగ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ కాంక్రీట్ రహదారులు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, శ్రీ శక్తి పథకం వాటి ద్వారా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన అనుభవం, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి లోకేష్ బాబు నవతరం ఆలోచనల సంకలనంగా రాష్ట్రలో సంక్షేమ పాలన నడుస్తోందన్నారు. పేదరికంలేని నవ సమాజాన్ని నిర్మించాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేలా శ్రామికులు తమ దీవెనలు, ఆశీస్సులు ఎల్లవేళలా ఈ ప్రభుత్వానికి అందించాలని కాలవ విన్నవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు మోహన్ రెడ్డి, లాలేప్ప, కురుబ హనుమంతు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం,మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ నాటకశాల హనుమంతు, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లీ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఖద్దరు వదిలేసి ఖాకి యూనిఫామ్ ధరించి ఆకట్టుకున్న ఆమిలినేని

ఖాకి యూనిఫాంలో ఆటో డ్రైవర్లతో ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 4 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శనివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం లో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఎప్పటిలాగానే ఖద్దరు వేసుకోకుండా అందుకు భిన్నంగా ఖాకి యూనిఫామ్ ధరించి ప్రతి ఒక్కరికి ఆకర్షితమయ్యారు కళ్యాణదుర్గం పట్టణ వీధులలో ఆటోడ్రైవర్లతోపాటు కలసి ర్యాలీ నిర్వహించారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమం విజయవంతమైందని ఎన్నికల్లో తాము హామీ ఇవ్వక పోయినప్పటికీ ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు సాదాసీదాగా ప్రతి ఒక్కరిలోనూ కలిసిపోయి ఆయన వ్యవహరించిన తీరు ప్రతి ఒక్కరికి భిన్నంగా కనిపించింది తానే స్వయంగా ఆటో నడుపుతూ కనిపించారు.వేదిక పైన కూడా ఆటోడ్రైవర్లతో కలిసి ఆసీనులయ్యారు ఎమ్మెల్యేను చూసిన ప్రతి ఒక్కరూ ఎప్పటిలాగా కాకుండా సాధారణ వ్యక్తిల వ్యవహరించడం ఆయన సాదా సిదా రైతు కుటుంబం నుంచి వచ్చిన వారు కావడంతోనే సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గురు ప్రసాద్ కుమార్ తిప్పేస్వామి తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు

స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రూటే వెరప్ప ...

ప్రభుత్వాసుపత్రిలోకి మారువేషంలో వెళ్లిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు .

మడకశిర టౌన్ అక్టోబర్ 4 ప్రభాతవార్త.

మడకశిర పట్టణంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కొంతమంది రోగులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ఆసుపత్రిలో డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని రోగుల పట్ల సరైన వైద్యం అందించక పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యేకు ప్రజలు ఫిర్యాదు తెలియజేయడంతో శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వసుపత్రికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తలకు క్యాప్, ముఖానికి మాస్క్ వేసుకొని,మారువేషంలో ప్రభుత్వాసుపత్రిలోకి వెళ్లి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి చికిత్స పొందుతున్న రోగుల యోగక్షేమాలను కనుక్కున్నారు, అనంతరం ప్రభుత్వాసుపత్రికి డ్యూటీ డాక్టర్లు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని రోగులకు అడిగి తెలుసుకున్నారు . ఆసుపత్రికి మారువేషంలో వచ్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ను చూసి రోగులు అవక్కయ్యారు ..ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పనితీరుకు మడకశిర నియోజకవర్గ ప్రజలు ప్రశంసలు గుప్పించారు.

ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే ఆటో డ్రైవర్ల కు పెద్దపీట..

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు,సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ అక్టోబర్ 4 ప్రభాతవార్త.

రాష్ట్ర చరిత్రలోనే కాదు దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఆటో డ్రైవర్లకు అండగా నిలబడిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు తెలిపారు. శనివారం పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల ఆవరణం నుండి పట్టణ పురవీధుల గుండా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు ఆటోలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఆటో కార్మికులకు ఒక సంవత్సరం బీమా పాలసీ కొరకు సొంత నిధులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చెల్లించారు.ఎన్నికల ముందు ఏ పథకాలు అయితే అమలు చేస్తానని హామీలు ఇవ్వడం జరిగిందో ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలన్నీ నెర వేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబులు పథకాలన్నీ హామీలను నెరవేరుస్తూ వచ్చారన్నా రు. ఇల్లులేని ఆటో డ్రైవర్లకు ఇల్లు మంజూరు చేయిస్తాన ని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 200కోట్ల రూపాయ లు కేటాయిస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం 445 కోట్ల రూపాయలు ఆటో డ్రైవర్లకు కేటాయించడం జరిగింద న్నారు.ఆర్టీవో అధికారులకు సూచిస్తా ఉన్నాం, త్వరలో

ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర పట్టణంలో స్పెషల్ డ్రైవ్ పెట్టి ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్ వంటి కార్యక్రమాలు హిందూపురం కి పోకుండా ఇక్కడే నిర్వహించే విధంగా ఏర్పాటు చేసే విధంగా చూస్తాం. ప్రతి ఒక్కరూ ఆ సందర్భంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మీరు రికార్డులు సరిగా చూసుకోవాలని చూసుకుంటే ప్రతి ఒక్కరూ లబ్ధిదారులేనని ఆటో డ్రైవర్లకు సూచించారు. మడకశిరకు పరిశ్రమలు రాబోతున్నాయి డిఫెన్స్, టెలికాం ఫ్యాక్టరీ సోలార్ ప్రాజెక్ట్ వస్తున్నాయి అవన్నీ పూర్తయితే ఆటో డ్రైవర్లకు కూడా జీవన విధానం మెరుగుపడుతుంది. అమరాపురం చెరువు నీరు ఇస్తామని హామీ ఇచ్చారు, మడకశిరకు సాగునీరు వస్తున్నాయి అమరాపురం చెరువుల వరకు కృష్ణా జలాలు అందించడం జరుగుతుందన్నారు, సాగునీరు సమస్య ఉండదు, త్రాగునీరు సమస్య ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాధాకృష్ణ,మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్,వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, ఐదు మండలాల కన్వీనర్లు, కౌన్సిలర్ లు, ఉమా శంకర్, హనుమంతు, సుభద్ర నాగేంద్ర, విక్రమ్, శ్రీనివాసులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దైవకార్యం ఎంతో పవిత్రమైనది

ఎంపీ బీకే పార్థసారథి మాజీ మంత్రి శంకరనారాయణ

సీతారామ విగ్రహాలకు పూజలు చేస్తున్న ఎంపీ పార్థసారథి

మాజీ మంత్రి శంకరనారాయణకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

బత్తలపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మనిషి నిత్యదైనంద న జీవితంలో దైవకార్యం ఎంతో పవిత్రమైనదని, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, వైసిపి మాజీ మంత్రి మాలగుండ్ల. శంకరనారాయణలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని గంటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం. విగ్రహాప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు వారు వేరువేరుగా హాజరయ్యారు. ఇందు లో భాగంగా ఆలయం ముందు భాగంలో ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమానికి ఎంపీ బీకే పార్థసారథి, శంకర నారాయణలు హాజరయ్యారు. గ్రామ పెద్దలు, పండితు లతో ఎదురెల్లి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికా రు. దేవాలయంలోకి చేరుకుని వేదపండితుల మంత్రో చ్చారణల మధ్య ధ్వజస్థంభం ప్రతిష్టా మహోత్సవం వైభవంగా జరిగింది. సీతారామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. శంకరనారాయణను పండితులు. గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో కలిసి భోజనాలు చేశారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్కుమార్, వైఎస్సార్సీపీ నాయకులు కొంకా ప్రసాద్, వ్యాపారం పెద్దప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా హిందూపురం ఎంపీ బీకే పార్థసారది పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయనకు గ్రామ పెద్దలు ఘణస్వాగతం పలికారు. ఆయన వెంట టీడీపీ మండలమండల కన్వీనర్ నారాయణరెడ్డి, నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల స్కీం ప్రారంభం

- సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్..
- ఆటోను డ్రైవింగ్ చేస్తున్న శ్రీరామ్
- మోడీ, చంద్రబాబు, పవన్ నాయకత్వంలో రాష్ట్ర సంక్షేమ పథకాలు అందుతున్నాయి హరీష్ బాబు.
- కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతోందన్న మధుసూదన్ రెడ్డి

ధర్మవరం రూరల్ అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఆటో డ్రైవర్ల కష్టాల నుంచి పుట్టిందని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో ఈ పథకం ప్రారంభం ఘనంగా జరిగింది. ముందుగా మార్కెట్ యార్డ్ వద్ద నుంచి టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు హరీష్, శేఖర్ తో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రవాణాశాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన మెగా చెక్కును అందజేశారు. మొత్తం నియోజకవర్గంలో 1130 మంది లబ్ధిదారుల ఖాతాలో రూ.1.69కోట్లు జమ చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లినప్పుడు వారి కష్టాలు చూసి సూపర్ సిక్స్ హామీలను ప్రకటించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే పథకాల రూపంలో సిక్సర్ల మీద సిక్సర్లు కొడుతోందని.. అయితే ఎవరికైనా కావాల్సింది ప్రజల నుంచి అభినందనలు సహకారం అని అన్నారు. తమ ప్రభుత్వం కూడా ప్రజల నుంచి సహకారం మాత్రమే కోరుతోందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. మీ సహకారంతో మరింత ముందుకు వెళ్లే విధంగా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. జనసేన నేత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. ఈరోజు ఆటో డ్రైవర్లకు 15వేల ఆర్థిక సాయం అన్నది చాలా ఉపయోగపడుతుందన్నారు. దీనిపై డ్రైవర